క్లుప్తంగా

ఎల్లమ్మతల్లికి పూజలు



జనగామ: చీటకోడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ తల్లిని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక చేశారు. గ్రామప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు పండాల అమ్మవారిని వేడుకున్నారు.

కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారు

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



మాట్లాడుతున్న డాక్టర్ రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నేడు(బుధవారం) విచారణకు హాజరు కానున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో తెలంగాణ సీనియర్ ఉద్యమ కారుడు, బీఆర్‌ఎస్ నేత చింతకుంట్ల జగన్‌రెడ్డి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడారు. కాళేశ్వరం విషయంలో సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు కోతులకు కొబ్బరిచిప్ప దొరికిన చందాన వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. సాక్షాత్తు సుప్రీంకోర్టు కాళేశ్వరం గొప్ప ప్రాజెక్టు అని పొగిడితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌ను బద్నాం చేసే పనిలో ఉందన్నారు. నియోజకవర్గంలో అవినీతి పాలన సాగుతుందని, ఎమ్మెల్యే కడియం అంటే కమిట్‌మెంట్ అని ఫ్లెక్సీలు పెడుతున్నారని, వాస్తవానికి కడియం అంటే కమిషన్లు అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, సీనియర్ నాయకులు సీహెచ్.జగన్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, చల్లా చందర్‌రెడ్డి, కుంభం కుమార్, పెసరు సారయ్య, పార్శి రంగారావు, తాటికొండ సురేష్, గుర్రం శంకర్, మారెపల్లి ప్రసాద్, గాదె రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను హరించడమే



కల్యాణ్

చిల్పూరు: జర్నలిస్టుల అరెస్టులు పత్రిక స్వేచ్ఛను హరించడమేనని వైఎస్సార్‌సీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు మునిగాల కల్యాణ్‌రాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. జర్నలిస్టుగా ప్రజాస్వామ్యంలో అతని పాత్రను మాత్రమే పోషించారన్నారు. మరో సీనియర్ జర్నలిస్టు కృష్ణంరాజు జాతీయ ఆంగ్ల దినపత్రికలో వచ్చిన అంశాలనే చెప్పారని, వాటిని వక్రీకరించి జర్నలిస్టులను అక్రమంగా అరెస్టులు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమే అవుతుందన్నారు. సాక్షి కార్యాలయాలపై దాడిచేయడం ఏపీ కూటమి సర్కారు అరాచక పాలనకు అద్దం పడుతోందని అన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

తరిగొప్పుల : కడుపునొప్పి భరించలేక ఇంట్లో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అంకుషాపూర్‌లో జరిగింది. ఎస్సై గుగులోత్ శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ షబ్బీర్ (54) టైలరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా షబ్బీర్ మూడేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. అయినా కడుపునొప్పి తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు మహ్మద్ సుబాన్ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తమ్మడపల్లి(జి)లో యువకుడు..

జఫర్‌గఢ్ : కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని తమ్మడపల్లి (జి)లో సోమవారం రాత్రి జరిగింది. ఎస్సై రామ్‌చరణ్ కథనం ప్రకారం.. తమ్మడపల్లి (జి)గ్రామానికి చెందిన పందిబోయిన రమేశ్ (25) డిగ్రీ చదువుతు వ్యవసాయ పనుల్లో తండ్రికి తోడుగా ఉండేవాడు. ఈ క్రమంలో రమేశ్ పొలం పనులు చేస్తుండగా ఒడ్డు మీద నుంచి జారిపడడంలో కడుపులో గాయాలయ్యాయి. అప్పటి నుంచి కడుపు నొప్పితో బాధపడుతుండగా ఆస్పత్రికి వెళ్లి చూపించిన నయం కాలేదు. కాగా సోమవారం సాయంత్రం రమేశ్ ఆర్‌ఎంపీ వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. రాత్రి 10 గంటలు కావొస్తున్న ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు అతడి కోసం వెతికారు. సుమారు 11గంటల సమయంలో వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. మృతుడి తండ్రి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

పునఃప్రారంభానికి పాఠశాలలు సిద్ధం

- దుస్తులు, పుస్తకాల పంపిణీకి రెడీ
- రూ.1,94,674 విలువైన ఏకరూప ఆట వస్తువులు
- కల్లెం, నేలపోగుల పీఎస్‌లలో ఏఐ ఆధారిత బోధన



నేలపోగులలో ఏఐ ఆధారిత బోధన జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ (ఫైల్)



జీడికల్ కుట్టు మిషన్ కేంద్రంలో విద్యార్థుల దుస్తులు కుడుతున్న మహిళ

లింగాలఘణపురం: ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రభుత్వం అందజేసే ఉచిత దుస్తులు కూడా మహిళలతో కుట్టించారు. ఎక్కడికక్కడే స్థానికంగా ఆయా గ్రామాల్లో విద్యార్థుల సైజుకు అనుగుణంగా మండలంలోని లింగాలఘణపురం, సిరిపురం, గుమ్మడవెల్లి, వడిచర్ల, నెల్లుట్ల, నేలపోగుల, మంథోనిగూడెం గ్రామాల్లో మహిళలు కుట్టు మిషన్ కేంద్రాల్లో దుస్తులు కుట్టి పంపిణీకి ఏర్పాట్లు చేశారు. పుస్తకాలు మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రానికి చేరాయి. అక్కడి నుంచి ఆయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. నోటు పుస్తకాలు ఇప్పటికే ఆయా పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నేరుగా అందజేశారు. ఈసారి ప్రత్యేకంగా ఆయా పాఠశాలల 50 శాతం నిధులతో అన్నీ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ.1,94,674ల విలువైన ఏకరూప ఆట వస్తువులను ప్రత్యేకంగా కొనుగోలు చేసి అందజేశారు.

మండలంలో 2,267 మంది విద్యార్థులు

మండలంలో ప్రాథమిక పాఠశాలలు 16 ఉండగా అందులో 609, ప్రాథమికోన్నత పాఠశాలలు 6 కాగా 258 మంది, 10 ఉన్నత పాఠశాలల్లో 1,400 మందితో మొత్తం 2,267 మంది విద్యార్థులు ఉన్నారు. అంతేకాకుండా ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఈ నెల 6 నుంచి ప్రారంభించి ఆయా గ్రామాల్లో బడీడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ఏఐ ఆధారిత బోధన

కల్లెం ప్రాథమిక, నేలపోగుల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రత్యేకంగా ఎఫ్‌ఎల్‌ఎస్-ఏఎక్స్‌ఎల్ (ఏఐ) ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లో కంప్యూటర్ ఆధారిత బోధన చేస్తున్నారు. విద్యార్థులు సులభంగా నేర్చుకొనే విధంగా నూతనంగా మార్చిలో ప్రారంభించి కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది 30 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలకు కూడా ఏఐ బోధన అమలు చేయనున్నట్లు తెలుస్తోంది.

అన్ని ఏర్పాట్లు పూర్తి



ప్రభుత్వ పాఠశాలల్లో బడులు ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పుస్తకాలు, నోటు బుక్స్ ఇప్పటికే పంపిణీ చేశాం. దుస్తులు కూడా ఆయా గ్రామాల్లోనే మహిళలు కుట్టు కేంద్రాల్లో పూర్తి చేశారు. సకల సౌకర్యాలు, నాణ్యమైన బోధన జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలి.

- విష్ణుమూర్తి, ఎంఈఓ

మధ్యాహ్న భోజన కార్మికులు అప్రమత్తంగా పనిచేయాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మధ్యాహ్న భోజన కార్మికులతో ఎంఈఓ, హెచ్‌ఎంలు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే కార్మికులు చిత్తశుద్ధితో, అప్రమత్తంగా పనిచేయాలని మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య అన్నారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ఆదర్శ పాఠశాలల హెచ్‌ఎంలు, మధ్యాహ్న భోజన కార్మికులకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఎంఈఓ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. హెచ్‌ఎంలు సంపత్, రమేష్, శోభారాణి, టీచర్లు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఎంఈఓ విష్ణుమూర్తి కోరారు. పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న నేపథ్యంలో మంగళవారం నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు శ్రీలత, విద్యారాణి, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనానరు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

జనగామ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన వంటకాలను వండి వడ్డించాలని మండల విద్యాధికారి శంకర్‌రెడిడ అన్నారు. మంగళవారం జనగామ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వంట కార్మికులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున ఈ శిక్షణ ఇచ్చామన్నారు.

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం వడ్డించాలని ఎంఈఓ ఇర్రి వెంకట్‌రెడ్డి అన్నారు. పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, వంట కార్మికులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

జనగామ రూరల్: మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులందరికీ పౌష్టికాహారం అందించాలని గానుగపహాడ్ ఉన్నత పాఠశాల సముదాయ హెచ్‌ఎం డాక్టర్ బి.దుర్గాప్రసాద్ అన్నారు. పాఠశాలలో హెచ్‌ఎంలు, మధ్యాహ్న భోజన కార్మికులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

చిల్పూరు: మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు రుచికరంగా అందివ్వాలని పల్లగుట్ట కాంప్లెక్స్ హెచ్‌ఎం పెనుమాటి వెంకటేశ్వర్లు అన్నారు. పల్లగుట్ట ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని 20 పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు, వంటసిబ్బందికి నిర్వహించిన సమావేశంలో చిల్పూరు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం చింతల కన్నయ్య అవగాహన కల్పించారు.

పరామర్శ



నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌గుప్త

పాలకుర్తి టౌన్: మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన బొంకూరి మహేందర్ అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, మంగళవారం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యాయుడు, వైఎస్సార్‌సీపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తడక జగదీశ్వర్‌గుప్త గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ధర్మసాగర్ మండలం జానకీపురం మాజీ సర్పంచ్ నవ్య తదితరులు ఉన్నారు.

అమ్మమాట, అంగన్‌వాడీబాట..



జనగామ రూరల్: వడ్లకొండలో అమ్మమాట, అంగన్‌వాడీ బాటలో సూపర్‌వైజర్, టీచర్లు

జనగామ/జనగామ రూరల్/తరిగొప్పుల/బచ్చన్నపేట: జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం అమ్మమాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కొత్తగానమోదైన చిన్నారులకు, తల్లులకు స్వాగతం పలికారు. జనగామలోని సత్రం కాలనీలో చిన్నారులు, తల్లులకు స్పెషల్ ఎగ్ బిర్యానిని వడ్డించారు. ఆయా కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సీడీపీఓలు, తహసీల్దార్లు, టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నియామకం



లక్ష్మి

రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన పోరెడ్డి లక్ష్మి మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర మంగళవారం లక్ష్మికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సాక్షి కార్యాలయాలపై దాడి అమానుషం

- దాడికి నిరసనగా జర్నలిస్టులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు



స్టేషన్‌ఘన్‌పూర్: రాస్తారోకో చేస్తున్న జర్నలిస్టులు, ప్రజాసంఘాల బాధ్యులు



పాలకుర్తి టౌన్: నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడి అమానుషమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సాక్షి కార్యాలయాలపై దాడిని ఖండిస్తూ సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా బస్టాండ్ సమీపాన అంబేడ్కర్ సెంటర్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం జాతీయ రహదారిపై కాసేపు రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కనకం గణేష్, బంగ్లా శ్రీను, కుంభం కుమార్, గుండె మల్లేష్, పులి శ్రీను, లకావత్ చిరంజీవి, మునిగెల వెంకటేశ్వర్లు, గాదె రాజు, హీరాసింగ్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు ఎండీ.యూనస్, జర్నలిస్టులు టి.మహేశ్వరచారి, రావుల నాగిరెడ్డి, తాళ్లపెల్లి బాబు, కన్నెబోయిన రవియాదవ్, మండల మోహన్, వంగ సదానందం, కొంగరి అర్జున్, మారపాక శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ అరెస్టు అప్రజాస్వామికం'

తరిగొప్పుల: సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తరిగొప్పుల మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బైరి శ్రీకాంత్ అన్నారు. సాక్షి కార్యాలయాలపై టీడీపీ నాయకుల దాడి, జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేయడంపై మంగళవారం మండలకేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు తాటి శ్రీనివాస్, సొంటిక్క కుమార్, మడికొండ తిరుమలేష్, నాగపూరి కిషన్‌గౌడ్, మూల మహేష్, బైరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లగుట్టలో..

చిల్పూరు: సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇసురం కృష్ణ అన్నారు. పల్లగుట్ట గ్రామంలో ఆటోయూనియన్, యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సాక్షి దినపత్రిక కార్యాలయంపై దాడి, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడంపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో జీడి రమేష్, పొన్నం బాబు, కొయ్యడ రమేష్, దార సంజీవ, పెండ్యాల రవి, గోగోని రవి, పోలు సొంబరాజు, చిర్ర సందీప్, మచ్చ ఇద్దమయ్య, బాసెట్టి హరిప్రసాద్ పాల్గొన్నారు.



తరిగొప్పులలో..



బచ్చన్నపేటలో నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు



కొడకండ్ల: నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల బాధ్యులు

శ్రీనివాసరావు అరెస్ట్ హేయం

కొడకండ్ల: సాక్షి సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ ప్రభుత్వం అక్రమ అరెస్ట్ చేయడం హేయనీయమని వివిధ ప్రజా సంఘాల నాయకులు అన్నారు. శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్, ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడిని మండల జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో నిరసన తెలిపారు. వివిధ సంఘాల నాయకులు, ఎస్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు దేశగాని హరగోపాల్‌గౌడ్,జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర సన్నాహక కన్వీనర్ భూక్య శ్రీను నాయక్, గిరిజన నాయకులు భూక్య యాకూబ్ నాయక్, వీర్యానాయక్, మోడపల్లి సోమన్న, పసునూరి లక్ష్మణ్, ఉప్పలయ్య, రవి పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: సాక్షి కార్యాలయాలపై టీడీపీ నాయకుల దాడి, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును ఖండిస్తూ మండల కేంద్రంలో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. జంగిలి భిక్షపతి, మేకల శ్రీనివాస్‌రెడ్డి, మల్యాల బాల్‌నర్సయ్య, తేలుకంటి శ్రీనివాస్, వనమైన వెంకటేష్‌గౌడ్, పంబాల మల్లేశం, సందెల సిద్దులు, చింతల మధుకృష్ణ, అల్వాల రాజు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: సీనియర్ జర్నలిస్టు కొమ్మునేని శ్రీనివాస్‌రావు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల కేంద్రంలో జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఏపీ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. జర్నలిస్టులు జ్యోతి రవి, బోనగిరి శ్రవణ్‌కుమార్, బుడిగే సురేష్, నల్లతీగల వెంకటేశ్వర్లు, రంజిత్‌కుమార్, బైరి భరత్ పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

పాలకుర్తి టౌన్: ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడి, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్‌రావు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేశారు. కాగా, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య, తాళ్లపెల్లి మల్లయ్య, యతిపతి శ్రీకాంత్‌లు.. నిరసనకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పాత్రికేయులు మేరుగు మధు, దాసరి యాకయ్య, విష్ణు, చిట్యాల మధు, చిదురాల ఎల్లయ్య, రాపోలు లక్ష్మణ్, బొమ్మగాని ప్రదీప్, గిరగాని వంశీ, మామిండ్ల సోమయ్య, కత్తుల యాకయ్య, రేపాల అశోక్, నాని, అంబోజు యాకయ్య, కమ్మగాని నరేష్ పాల్గొన్నారు.



చిల్పూరు: పల్లగుట్టలో.. వివిధ సంఘాల నాయకులు



జఫర్‌గఢ్‌లో..

దేవరుప్పుల: ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పనిచేసే మీడియా సంస్థలపై దాడిచేయడం అప్రజాస్వామిక చర్య అని సీనియర్ జర్నలిస్టు ఈటూరి విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏపీలో సాక్షి దినపత్రిక కార్యాలయాలపై దాడి, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావు అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నల్ల లక్ష్మీపతి, పసునూరి సత్యనారాయణ, గోలి రవీందర్‌రెడ్డి, ఊడుగు సందీప్, గుండు సుధాకర్, నల్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పులలో..

చినజీయర్‌స్వామిని కలిసిన ఎర్రబెల్లి



దేవరుప్పుల/పాలకుర్తిటౌన్: సప్త సముద్రాలు దాటి విదేశీ పర్యటనకు వెళ్లినా తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక చింతన కోసం పాటుపడే శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్‌స్వామిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వెళ్లిన మన దేశ, రాష్ట్ర ప్రజలు ఇక్కడ భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవడం అభినందనీయమన్నారు.

'భూభారతి'తో భూ సమస్యల పరిష్కారం

రఘునాథపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం కానున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులో ఆయన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ మోహ్సిన్‌ముజ్తబ, ఏఆర్‌ఐ రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ ఫణికిషోర్, డీటీ ప్రవంతి అన్నారు. మండలంలోని పోచన్నపేట, దబ్బగుంటపల్లిలో నిర్వహించిన సదస్సుల్లో వారు పలు రకాల దరఖాస్తులు స్వీకరించారు. ఎంఆర్‌ఐ వంశీ కృష్ణ, ఏఆర్‌ఐ మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

'జాతి గర్వించ దగ్గ మనిషి మంద కృష్ణ'

నర్మెట: మాదిగ జాతి గర్వించ దగ్గ మనిషి మంద కృష్ణ మాదిగ అని ఎమ్మార్పీస్ జిల్లా ఇన్‌చార్జ్ బోడ సునీల్ అన్నారు. ఎమ్మార్పీఎస్, దాని అనుబంధసంఘాల ఆధ్వర్యంలో మండలకేంద్రంలో సందెన రవిందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జులై 7న జరుపబోయే 31వ వసంతాల ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జండా ఎగరవేసి ఘనంగా నిర్వహించాలని కోరారు. జిల్లా ఇన్‌చార్జి తోకల చిరంజీవి, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్, ఉపాధ్యక్షుడు కొంపెల్లి అంబేద్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాదేవుడి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొడకండ్ల: మండలకేంద్రంలోని మహాదేవుని ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగారక చతుర్థిని పురస్కరించుకొని పూజారి పిండిపోలు నాగదక్షిణమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి శివలింగను ఆకర్షణీయంగా అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.


అపరిష్కృత సమస్యలకు పరిష్కారం

దేవరుప్పుల: భూభారతితో అపరిష్కృత భూసమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ ఆండాళ్ సూచించారు. మాధాపురంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించగా పలు రకాలకు చెందిన దరఖాస్తులు స్వీకరించారు.

దరఖాస్తు చేసుకోండి

బచ్చన్నపేట: కుటుంబ యజమాని మృతి చెందితే ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకం ద్వారా వచ్చే లబ్ధి కోసం ఆ కుటుంబ వారసులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఆర్‌ఐ మెర్గోజు వంశీ కృష్ణ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. 2023 జూలై 23వ తేదీ తర్వాత ఎవరైనా కుటుంబ యజమాని మృతిచెందినట్లయితే ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 వేలను అందించడం జరుగుతుందన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల లోపు మృతి చెందిన యజమాని ఉంటే కుటుంబ సభ్యులు నేడు (బుధవారం) మండల కేంద్రంలోని తహసీల్‌లో దరఖాస్తు చేసుకోవాన్నారు. మరణ ధ్రువీకరణ పత్రం, మృతుడి ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డులు, అఫిడెవిట్, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

తెలంగాణ ఉద్యమకారుడు రమేశ్ మృతి



రమేశ్(ఫైల్)

దేవరుప్పుల: తెలంగాణ సాధన ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మొలుగూరి రమేశ్(50) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. మంగళవారం ఆయన స్వగ్రామమైన కామారెడ్డిగూడెంలో మృతదేహానికి బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధన

చిల్పూరు/పాలకుర్తి: ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధన అందుతుందని ఎంఈఓ దాసరి గోవర్దన్ అన్నారు. మంగళవారం 5వ రోజు బడిబాట ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పెనుమాటి వెంకటేశ్వర్లు, చిదురాల కన్నయ్య, కర్ణాకర్, లక్ష్మి, సౌభాగ్యవతి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పాలకుర్తిలో జరిగిన బడిబాట కార్యక్రమంలో పెద్ద తండా హెచ్‌ఎం అనిల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు మధ్యాహ్న భోజనం, దుస్తులు తదితర వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు ఎస్.అనిల్, నవీన్, అశ్విని, సునీత తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌లోని బంజారా ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి'


పాలకుర్తి టౌన్: బంజారాల ఓట్లతోగద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుండా శఠగోపం పెట్టాడని వెంటనే కాంగ్రెస్ పార్టీలోని బంజార ఎమ్మెల్యేలు రాజీనామ చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి కునుసోత్ ప్రవీణ్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.

మారిన ట్రాన్స్‌కో అధికారుల ఫోన్ నంబర్లు

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో ట్రాన్స్‌కో అధికారుల ఫోన్ నంబర్లు మరినట్లు వినియోగదారులు గమనించాలని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. ఎల్‌ఎం 8712482766, ఏఈ 8712482768, ఈఆర్‌ఓ, ఏఏఓ 8712482784, ఏడీఈ 8712482781, డీఈ 8712482792, ఎస్‌ఈ 8712482677 నంబర్లు అందుబాటులో ఉంటాయన్ని తెలిపారు.

ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తా

టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి



కొడకండ్ల: రాజునాయక్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఝాన్సీరెడ్డి, యశస్వినిరెడ్డి

కొడకండ్ల/దేవరుప్పుల/పాలకుర్తిటౌన్: మీ ఆదరణ, అభిమానంతో అండగా ఉంటూ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలుగా నియామకమై తొలిసారిగా మంగళవారం పలు మండలాలకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో కలిసి వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆమెకు పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు. కాగా, గిర్నితండా వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోత్ రాజునాయక్ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు సురేష్‌నాయక్, రాజేష్‌నాయక్, యాకేష్‌యాదవ్, నల్ల శ్రీరామ్, రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.